teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 213 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 1 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణపై ప్రభావం చూపనున్న ఫెంగల్ తుపాన్

వాతావరణ శాఖ ప్రకటన



02



రుణ మాఫీ కాని రైతుల కోసం రూ.2,747.67 కోట్లు విడుదల

# రైతులకు గుడ్ న్యూస్

### సమస్యలను పరిష్కరించి మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన

### 3.14 లక్షల రైతుల ఖాతాల్లో జమకానున్న మాఫీ మొత్తం

రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు రుణ మాఫీ కాని రైతుల కోసం తాజాగా రూ.2,747.67 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. లబ్ధిదారులకు రుణమాఫీ ప్రాసెస్‌లో నెలకొన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

– హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్)




02

# మావోయిస్టుల బ్యానర్ల కలకలం



### పీఎల్ జీఏ వారోత్సవాలను విజయవంతానికి పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టుల బ్యానర్లు కలకలం రేపాయి. మావోయిస్టు పార్టీ డిసెంబర్ 2 నుండి 8వ తేదీ వరకు తలపెట్టిన పీఎల్ జీఏ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తు బ్యానర్లు ప్రదర్శించారు. చర్ల మండలం పూసుగుప్ప వద్దిపాడు

మిగతా 2 లో





# మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించడానికి మంత్లీ పాస్

### రూ.1450 కే నెలంతా ప్రయాణించే అవకాశం

### తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సజ్జనార్ అనేక ఆఫర్లను తీసుకువచ్చారు. తద్వారా ప్రయాణికులను ఆర్టీసీకి మరింత దగ్గర చేసే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియాలోనూ యాక్టీవ్ గా ఉండే సజ్జనార్



# కృష్ణా, గోదావరి జలాల్లో నీటి వాటాలను దక్కించుకోవాలి

### అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలను దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం వాటిల్లకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఆదేశించారు.

హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): అందుకు అవసరమైన సాక్ష్యాధారాలు, రికార్డులు, ఉత్తర్వులు సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను, న్యాయ నిపుణులను అప్రమత్తం చేశారు. ఇరిగేషన్

మిగతా 2 లో



# డిసెంబర్ 6న అష్టలక్ష్మీ మహోత్సవ్

### మహోత్సవ్ ప్రారంభించనున్న ప్రధాని మోదీ

న్యూ ఢిల్లీ, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): మూడు రోజుల పాటు జరిగే అష్టలక్ష్మి మహోత్సవ్ 2024ను వచ్చే నెల 6న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించను న్నారు. ఈ ఉత్సవం మొత్తం ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు – అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్ మరియు త్రిపుర మరియు సిక్కిం యొక్క సాంస్కృతిక, సహజ

మిగతా 2 లో

# ఇండస్ట్రియల్ కారిడార్ భూసేకరణకు కొత్త నోటిఫికేషన్

### భూసేకరణను అడ్డుకున్న అక్కడి ప్రజలు

వికారాబాద్ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని లగచర్లలో ఫార్మాసిటీ కోసం సర్కార్ విడుదల చేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేసిన విషయం తెలిసింది. అయితే, తాజాగా దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల, పోలేపల్లిలో కొత్తగా ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూసేకరణకు

మిగతా 2 లో



# పాలిటిక్స్‌కు తాత్కాలిక విరామం

### కేటీఆర్ షాకింగ్ డెసిషన్

### ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకు ఇంట్రెస్టింగ్ గా మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుండటంతో ఈ సంవత్సరం పాటు తామేమి చేశామో అధికార పక్షం

మిగతా 2 లో

# ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు

### కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

### రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసేలా ఉద్యమం



హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నాంపల్లిలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసేలా ఉ ద్యమం చేయాలని నేతలను పిలుపునిచ్చారు. కొత్త రక్తం పార్టీలో చెరబోతుంది. గ్రామ స్థాయి నుంచి జాతీయి స్థాయ వరకు కొత్త

మిగతా 2 లో

# పాముకాటును నోటిఫై చేయదగిన వ్యాధిగా ప్రకటించాలి

### రాష్ట్రాలను కోరిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ



న్యూ ఢిల్లీ, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రజారోగ్య చట్టం లేదా ఇతర వర్తించే చట్టాల సంబంధిత నిబంధనల ప్రకారం పాముకాటు కేసులు మరియు మరణాలను నోటిఫై చేయదగిన వ్యాధిగా మార్చాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

మిగతా 2 లో



రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల పాటు

# ప్రజాపాలన విజయోత్సవాలు

### విజయోత్సవాలకు అసెంబ్లీ ఇంచార్జీల నియామకం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై డిసెంబరు 7 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు

మిగతా 2 లో

# టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్



హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ (టీజీపీఎస్సీ)గా ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశంను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం

మిగతా 2 లో



# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

### చెరువుల పరిరక్షణ చర్యలపై దృష్టి పెట్టాం

హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో జాతీయ సదస్సులో రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ

మిగతా 2 లో

# రైతులకు గుడ్ న్యూస్




హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు రుణ మాఫీ కాని రైతుల కోసం తాజాగా రూ.2,747.67 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. లబ్ధిదారులకు రుణమాఫీ ప్రాసెస్‌లో నెలకొన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు రుణమాఫీ కాని 3.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,747.67 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, తెలంగాణలో అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే రెండు విడతల్లో రుణమాఫీ చేసింది. అయితే, సాంకేతిక కారణాలు, వివిధ కారణాల వల్ల కొందరు అర్హులకు రుణమాఫీ జరగలేదు. అర్హులైన 3.14 లక్షల మంది రైతులకు రుణమాఫీ నిధులు కాలేదు. దీంతో టెక్నికల్ సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం తాజాగా మిగిలిన రైతులకు పంట రుణమాఫీ నిధులు విడుదల చేసింది.

## ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు

మొదటి పేజీ తరువాయి
నాయకత్వం రాబోతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి నాయకత్వం వచ్చేలా కమిటీలు వేయాలని సూచించారు. తెలంగాణలో బీజేపీ కి మంచి భవిష్యత్తు ఉందని ప్రధాని చెప్పారని గుర్తుచేశారు. హామీల అమలులో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మీరు ధైర్యంగా ముందుకి వెళ్ళాలని ప్రధాని మాకు భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించినట్లు చెప్పుకొచ్చారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో ముందుకి వెళ్దామని సూచించారు. ఆదివారం బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేస్తామని ప్రకటించారు. అసెంబ్లీ, జిల్లాల వారీగా చార్జిషీట్ తయారు చేసి విడుదల చేస్తామని అన్నారు.

## డిసెంబర్ 6న అష్టలక్ష్మీ మహోత్సవ్

మొదటి పేజీ తరువాయి
మరియు శిల్ప సంపదను ప్రదర్శిస్తుంది. శుక్రవారం న్యూ ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి (డోనర్) మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఈశాన్య భారతదేశం మరియు దేశంలోని మిగిలిన ప్రాంతాల మధ్య సాంస్కృతిక మరియు ఆర్థిక అంతరాన్ని తొలగిస్తుందని అన్నారు. మహోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు, చేతివృత్తుల చేతిపనుల ప్రత్యక్ష ప్రదర్శనలు, సాంకేతిక సమావేశాలు, కొనుగోలుదారుల-విక్రేత సమావేశాలు మరియు పెట్టుబడి రౌండ్‌టేబుల్‌లు జరుగుతాయని ఆకాశవాణి ప్రతినిధి నివేదించారు. శ్రేయస్సు, సంపద, జ్ఞానం, ధర్మం, వ్యవసాయం మరియు ఇతర లక్షణాలకు ప్రతీకగా లక్ష్మీ దేవి యొక్క ఎనిమిది అవతారాల పేరుతో అష్ఠలక్ష్మి మహోత్సవ్ పేరు పెట్టారు. పండుగ యొక్క చిహ్నం పూర్వీ, ఈశాన్య ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక యువతి, ప్రతి రాష్ట్రానికి చెందిన అంశాలు ఆమె వేషధారణలో కనిపిస్తాయి. ఈ ప్రాంతంలోని 320 మంది రైతులు మరియు చేతివృత్తుల వారి ఉత్పత్తులు మరియు కళలను ప్రదర్శించే గ్రామీణ హాట్ బజార్ ఖచ్చితంగా అతిపెద్ద ఆకర్షణగా ఉంటుంది. ప్రతి రాష్ట్రం ఒక ప్రత్యేక పెవిలియన్‌తో పాటు జీఐ పెవిలియన్, ఈశాన్య పర్యాటక గ్యాలరీ మరియు ముగా మరియు ఏరి సిల్క్ గ్యాలరీలను కలిగి ఉంటుంది. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేస్తారు. ముఖ్యమంత్రుల ప్యానెల్ చర్చ కోసం ప్రతి ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈశాన్య ప్రాంతాలను దేశ అభివృద్ధి ఇంజిన్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతలో ఈ ఉత్సవం భాగమని మిస్టర్ సింధియా హైలైట్ చేశారు. ఈ మహోత్సవ్ ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించడమే కాకుండా, దాని ఆర్థిక అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడుతుందని, చేతివృత్తులు, చేనేత కార్మికులు మరియు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని మంత్రి అన్నారు. ఈశాన్య ప్రాంతాల జీవితం, సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రపంచం చూసేందుకు అష్ఠలక్ష్మి మహోత్సవం ఖచ్చితంగా ఒక విండో అవుతుంది.

## పాముకాటును నోటిపై చేయదగిన వ్యాధిగా ప్రకటించాలి



మొదటి పేజీ తరువాయి
రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు అడిషనల్ చీఫ్ సెక్రటరీ (ఆరోగ్యం)కి రాసిన లేఖలో, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ, పాముకాట్లు ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య అని నొక్కిచెప్పారు. ముఖ్యంగా రైతులు మరియు గిరిజన జనాభాలో పాముకాటు మరణాలు, అనారోగ్యం మరియు వైకల్యానికి కారణమవుతుందని ఆమె హైలైట్ చేసింది. 2030 నాటికి పాముకాటు సంబంధిత మరణాలను సగానికి తగ్గించాలనే లక్ష్యంతో సంబంధిత మంత్రిత్వ శాఖలు మరియు వాటాదారులతో సంప్రదింపులు జరిపి, 2030 నాటికి స్నేక్‌బైట్ ఎన్వినోమింగ్ నివారణ మరియు నియంత్రణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను మంత్రిత్వ శాఖ ప్రారంభించిందని శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఎన్‌ఏపీఎస్‌ఈ కింద ఉన్న ముఖ్య లక్ష్యాలు పాముకాటు కేసులు మరియు మరణాలపై నిఘాను బలోపేతం చేయడం భారతదేశం. గుర్తించదగిన వ్యాధి అనేది నిర్ధారణ అయినప్పుడు ప్రజారోగ్య అధికారులకు నివేదించాల్సిన వ్యాధి. ఈ ఆవశ్యకత యొక్క లక్ష్యం వ్యాధుల వ్యాప్తిని పర్యవేక్షించడం, నియంత్రించడం మరియు నిరోధించడం మరియు ప్రజారోగ్యాన్ని పరిరక్షించే చర్యలను అమలు చేయడం.

## కృష్ణా, గోదావరి జలాల్లో నీటి వాటాలను దక్కించుకోవాలి

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితి, కృష్ణా గోదావరి జలాలపై ఉన్న అంతరాష్ట్ర వివాదాలు, నీటి వాటాల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల నీటి వాటాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయించాల్సి ఉంది. ట్రిబ్యునల్ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభిప్రాయాలను, ఆధారాలను మాత్రమే సేకరించింది. త్వరలోనే ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్రాలు తమ వాదనలు వినిపించాల్సి ఉంటుందని, ఆ తర్వాత ట్రిబ్యునల్ నిర్ణయం వెలువడుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించి ఇప్పటివరకు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు, ఏయే ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను ఇప్పటికే ట్రిబ్యునల్‌కు సమర్పించారు. జలశక్తి మంత్రిత్వ శాఖకు ఇచ్చిన నివేదికలన్నింటినీ వరుస క్రమంలో సిద్ధంగా ఉంచుకోవాలని, వాటి ఆధారంగా ట్రిబ్యునల్ ఎదుట పకడ్బందీగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ నీటి సూత్రాల ప్రకారం నదీ పరివాహక ప్రాంతాన్ని బట్టి అదే దామాషా ప్రకారం నీటి కేటాయింపులుండాలి. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉండగా ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అదే వాదనల ప్రకారం 1005 టీఎంసీల్లో 70 శాతం నీటి వాటా తెలంగాణకు దక్కేలా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ కృష్ణా డెల్టాకు వినియోగిస్తున్నందున, వాటికి బదులుగా నాగార్జునసాగర్ ఎగువన 45 టీఎంసీలు తెలంగాణకు నీటి కేటాయింపులున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆ నీటి వాటాను ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకునే ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ ఇప్పటివరకు పూర్తి చేయనందున, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల నిర్ణయాలను ఎందుకు పట్టించుకోవాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ పూర్తయ్యేవరకు గోదావరి, కృష్ణా బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీం కోర్టులో వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వివిధ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా జలాల్లో కోటాకు మించి ఎక్కువ నీటిని ఏపీ తరలిస్తోందని చర్చ జరిగింది. నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా లెక్కించే టెలీ మెట్రీ విధానంతో దీనికి అడ్డుకట్ట వేసే వీలుందని అధికారులు సీఎంకు వివరించారు. టెలీ మెట్రీ పరికరాలకయ్యే రూ.12 కోట్లు రెండు రాష్ట్రాలు చెరి సగం చెల్లించాలని అధికారులు సీఎంకు వివరించారు. అవసరమైతే మొత్తం డబ్బులు ముందుగా భరించి టెలీమెట్రీ అమల్లోకి తీసుకురావాలని, ఏపీ ఇచ్చినప్పుడు రీయింబర్స్ చేసుకోవాలని సీఎం సూచించారు. నీటి వినియోగం విషయంలో జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులన్నింటి ద్వారా ఏ రాష్ట్రం ఎన్ని నీళ్లు వాడుకుంటుందో లెక్కలు తీయాలని ఆదేశించారు. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు, బంకంచెర్ల హెడ్ రెగ్యులేటరీ, తెలుగు గంగ, కేసీ కెనాల్, హంద్రీ నివా, గాలేరు నగరి, వెలుగోడు ప్రాజెక్టుల నుంచి ఎంత నీటిని తరలిస్తున్నారనే వివరాలన్నీ రికార్డు చేయాలని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు, సమ్మక్క బ్యారేజీకి అవసరమైన అనుమతులు తీసుకోవాలని, పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన పనులన్నీ తొందరగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, నీటి వాటాలకు సంబంధించి సమర్థంగా వాదనలు వినిపించేందుకు 2014 నుంచి ఇప్పటివరకు ఉన్న జీవోలు, తీర్పులే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవోలు, మెమోలు, ప్రాజెక్టుల డీపీఆర్లు, అప్పటి నుంచి నీటి వాటాల్లో తెలంగాణకు జరిగిన నష్టాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. వీటి ఆధారంగా అన్ని వేదికలపై తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేలా సమర్థమైన వాదనలు వినిపించాలని సూచించారు.

## తెలంగాణపై ప్రభావం చూపనున్న ఫెంగల్ తుపాన్



తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడి తమిళనాడును ముంచెత్తి, ఏపీని వణికిస్తున్న ఫెంగల్ తుపాను తెలంగాణపైనా ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే ఈ ప్రభావం శుక్రవారం సాయంత్రం నుంచే రాష్ట్రంపై కనిపిస్తోంది. ఇక శనివారం పలు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఇక ఆది, సోమవారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడనున్నాయి. ఈ మేరకు ఆ జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. అలాగే చలి తీవ్రతా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఐపీఎస్ అధికారి బుర్ర వెంకటేశం

మొదటి పేజీ తరువాయి
శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బురర్రా వెంకటేశం నియామకానికి సంబంధించిన ఫైల్‌పై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతకం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులవ్వడంతో ఇప్పుడున్న అన్ని పోస్టులకు రాజీనామా బుర్ర వేంకటేశం రాజీనామా చేయనున్నారు. ఇప్పటికే ఈయన వీఆర్ఎస్ అప్లై చేయడంతో దానికి ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. డిసెంబర్ 2న వెంకటేశం బాధ్యతలు స్వీకరించనున్నారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులవడం వల్ల సంతోషంగా ఉందని వెంకటేశం తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు

మొదటి పేజీ తరువాయి
నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. డిసెంబర్ 1 నుంచి 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజాపాలన విజయోత్సవాలకు టీపీసీసీ అసెంబ్లీ ఇంచార్జీలను నియమించింది. ఈ మేరకు టీపీసీసీ శనివారం 119 నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## మావోయిస్టుల బ్యానర్ల కలకలం



మొదటి పేజీ తరువాయి
ప్రధాన రహదారి రొట్టెంత వాగు సమీపంలో ఆజాద్ పేరుతో ఈ బ్యానర్లు వెలిశాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కరకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో గత సెప్టెంబర్ మొదటి వారంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో లచ్చన్న దళానికి ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. ఎన్ కౌంటర్ తర్వాత గత అక్టోబర్ లో ఈ జిల్లాలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగాను, మావోయిస్టు పార్టీ 20వ వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని బ్యానర్లు ప్రదర్శించారు. తాజాగా పీఎల్ జీఏ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తు బ్యానర్లు ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో పోలీసు బలగాలు ఏజెన్సీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లను మరోసారి ముమ్మరం చేస్తున్నాయి. పీఎల్ జీఏ వారోత్సవాల వేళ ఉనికి కోసం, సంచనాల కోసం మావోయిస్టులు హింసాత్మక, విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం లేకపోలేదన్న అనుమానాలతో మావోల కదలికలపై నిఘా పెంచారు.

## మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించడానికి మంత్లీ పాస్

మొదటి పేజీ తరువాయి
ఆర్టీసీ ఆఫర్లు, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు షేర్ చేస్తూ ఉంటారు. తద్వారా ప్రయాణికులకు ఆయా వివరాలను చేరవేస్తూ ఉంటారు. తాజాగా సజ్జనార్ ఆర్టీసీ తీసుకువచ్చిన ఆఫర్ గురించి ట్వీట్ చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

### జిల్లా బస్సుల్లో 10 శాతం డిస్కౌంట్

గ్రేటర్ హైదరాబాద్ రీజియన్లో ఆర్టీసీ నడిపే మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించడానికి మంత్లీ పాస్ ను తీసుకువచ్చినట్లు సజ్జనార్ తెలిపారు. రూ.1450 కే ప్రయాణికులు ఈ బస్సులో నెలంతా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ పాస్ ఉన్న వారికి జిల్లా, ఇంటర్ స్టేట్ బస్సుల్లో పది శాతం డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ లో ఉంటూ నిత్యం బస్సుల్లో ప్రయాణించే వారికి ఈ పాస్ సౌకర్యంగా ఉంటుంది. ఈ పాస్ తీసుకున్న వారు మెట్రో డీలక్స్ బస్సులు మాత్రమే కాకుండా ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లోనూ జర్నీ చేయవచ్చు. అంటే ఏసీ బస్సు తప్పా ఏదైనా ఎక్కొచ్చన్నమాట. నెలకు రూ.1450 అంటే రోజుకు కేవలం రూ.48 రూపాయలు మాత్రమే చెల్లించి అన్ లిమిటెడ్ గా ప్రయాణం చేయొచ్చన్న మాట.

## పాలిటిక్స్‌కు తాత్కాలిక విరామం

మొదటి పేజీ తరువాయి
ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తుంటే ఈ ఏడాది కాలంగా రాష్ట్ర ప్రజలు ఏం నష్టపోయారో ప్రచారం చేస్తామని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నాయి. దీంతో ఇరు పక్షాల మధ్య పొలిటికల్ ఫైట్ పీక్స్ కు చేరుకుంటున్నది. ఇటవంటి తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షాకింగ్ డెసిషన్ తీసుకున్నారు. పాలిటిక్స్ కు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు శనివారం ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. కొన్ని రోజుల పాటు వెల్‌నెస్ రిట్రీట్‌కి వెళ్తున్నాను. నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా కోల్పోరని ఆశిస్తున్నాను అంటూ స్మైల్ ఎమోజీతో కూడిన ట్వీట్ చేశారు. దీంతో కొంత కాలం రెస్ట్ తీసుకుని రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రావాలని సొంత పార్టీ నేతలు, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఆయన ఎక్కడికి వెళ్తున్నారని ఆరా తీస్తున్నారు. అయితే ఇన్నాళ్లు మీటింగ్ లు, ప్రెస్ మీట్లు, సోషల్ మీడియాలో సెటైర్లు, కౌంటర్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడిన కేటీఆర్ ఆల్ ఆఫ్ సడెన్ గా ఈ విరామం ప్రకటించడం వెనుక మతలబు ఏంటనే చర్చను తెరపైకి తీసుకువస్తున్నారు. దీంతో కేటీఆర్ ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేయబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.

## త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్

మొదటి పేజీ తరువాయి



చర్యలపై దృష్టి పెట్టామన్నారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయన్న రంగనాథ్ ఎక్కువగా ధనవంతులే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన స్థలాల్లో పేదలకంటే వారే ఎక్కువగా ఉన్నారంటూ రంగనాథ్ వ్యాఖ్యానించారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఆక్రమణల్లో ఉన్నారని తెలిపారు. "ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎవరినీ వదలం హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం అని రంగనాథ్ హెచ్చరించారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ భూసేకరణకు కొత్త నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి
శనివారం ఉదయం ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో ఫార్మా కంపెనీ ల ఏర్పాటుతో పచ్చని పల్లెలు కాలుష్యానికి నెలవుగా మారుతాయని అక్కడి ప్రజలు భూసేకరణను అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే కాలుష్య రహిత కంపెనీలను ఏర్పాటు చేస్తే స్వచ్ఛందంగా భూములు ఇస్తామని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన నేపథ్యంలో లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు దుద్యాల మండల పరిధిలోని లగచర్లలో 110.2 ఎకరాలు, పోలేపల్లిలో 71.9 ఎకరాల్లో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణకు ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. కాగా, కొత్తగా ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా ముఖ్యంగా టెక్స్‌టైల్ కంపెనీ లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## గేమ్ ఛేంజర్ కాబోతున్న నీటి మీటర్లు

నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం దేశంలోని 21 ప్రధాన నగరాల్లో 2025 నాటికి భూగర్భ జలవనరులు అంతరించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. నీటి వనరులను భద్రపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.భారతదేశ నీటి సంక్షోభం ఒక పతాక స్థాయికి చేరుకుంది, ఇది దేశ భవిష్యత్తుకు గణనీయమైన సవాళ్లను విసురుతోంది. నీటి వనరులను భద్రపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇటీవలి నీతి ఆయోగ్ అధ్యయనాల ప్రకారం ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి మెట్రోపాలిటన్ హబ్ లతో సహా 21 ప్రధాన నగరాల్లో 2025 నాటికి భూగర్భ జల వనరులు అంతరించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఇది గణాంకాలే కాదు, తన భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి అత్యవసరంగా ప్రయత్నిస్తున్న దేశానికి మేల్కొలుపు పిలుపు. 2025 నాటికి భారతదేశం నీటి ఒత్తిడికి గురవుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తున్నందున, తలసరి నీటి లభ్యత ఏటా 1,000 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువగా పడిపోతుంది. తక్షణ చర్య అవసరం.భారతదేశం వేగవంతమైన పట్టణీకరణ ప్రకృతి దృశ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు సవాలు మరింత భయంకరంగామారుతుంది. 2030 నాటికి పట్టణ జనాభా 600 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. నగరాలు తమ నీటి నిర్వహణ వ్యూహాలను ప్రాథమికంగా మార్చుకోవాలి. కాలం చెల్లిన మౌలిక సదుపాయాలు, బలహీన పంపిణీ వ్యవస్థల ద్వారా వర్ణించిన ప్రస్తుత విధానం, వేగంగా అభివృద్ధి చెందుతున్న మన పట్టణ కేంద్రాల్లో పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి సరిపోదు.గ్లోబల్ వార్మింగ్ భారతదేశ నీటి భద్రత లక్ష్యాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. భారత వాతావరణ శాఖ పరిశోధనలు ప్రకారం 2023 అత్యంత వేడి సంవత్సరాల్లో ఒకటిగా నివేదించింది. ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక సగటు కంటే 0.65 డిగ్రీలు పెరుగుతున్నాయి. ఈ వేడెక్కుతున్న ధోరణి అస్థిరమైన రుతుపవనాల నమూనాలు, నీటి వనరుల వేగవంతమైన బాష్పీభవనం, పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా తీరప్రాంత జలాశయాలపై ఒత్తిడి పెరగడం వంటి సవాళ్ల శ్రేణిని ప్రేరేపించింది.ఆర్థిక పరిణామాలు కూడా అంతే ఆందోళనకరంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, ప్రస్తుత నీటి నిర్వహణ పద్ధతులు కొనసాగితే, వాతావరణ మార్పు 2050 నాటికి భారతదేశ జీడీపీ 2.8 శాతం తగ్గిపోవచ్చని సూచిస్తున్నాయి. పర్యావరణ, ఆర్థిక సవాళ్ల కలయిక తక్షణ, వినూత్న పరిష్కారాలను కోరుతుంది.పెరుగుతున్న ఈ సవాళ్లను పరిష్కరించడానికి, సాంకేతికతలు నీటి-సురక్షితమైన భారతీయ నగరాల కోసం సమగ్ర దృష్టిని అభివృద్ధి చేయాలి. ఇది సాంకేతిక పరిష్కారాలను మించి, పట్టణ నీటి నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు అధునాతన సాంకేతికలను స్థిరమైన పద్ధతులతో అనుసంధానించే పరివర్తన విధానాన్ని అవలంభిస్తుంది. ఈ విజన్ లో ప్రధానమైనది గొప్ప మౌలిక సదుపాయాల విస్తరణ. అధునాత లీక్ డిటెక్షన్ సిస్టమ్ లు వాస్తవ-సమయ నీటి నాణ్యత పర్యవేక్షణతో పాటు పనిచేస్తాయి. అయితే ఒత్తిడి నిర్వహణ పరిష్కారాలు, ఆటోమేటెడ్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ లు సరైన వనరుల వినియోగాన్ని నిర్ధారిస్తాయి. అయితే సాంకేతికత మాత్రమే సరిపోదు. నీటి డిమాండ్ నమూనాలను అంచనా వేయడానికి, పంపిణీ నెట్ వర్క్ లను ఆప్టిమైజ్ చేయడానికి, సిస్టమ్ వైఫల్యాలను ముందస్తుగా నిరోధించడానికి, చురుకైన, సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యూహాన్ని నిర్ధారించడానికి ఈ విధానం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగును తప్పనిసరిగా ఉపయోగించాలి.బహుశా ముఖ్యంగా, ఈ దృష్టి నిజమైన పరివర్తనకు చురుకైన సంఘం భాగస్వామ్యం అవసరమని గుర్తిస్తుంది. ప్రజా చైతన్య ప్రచారాలు, నీటి సంరక్షణ ప్రోత్సాహకాలు, సాధారణ కమ్యూనిటీ ఫీడ్‌బ్యాక్ సెషన్‌ల ద్వారా, సాంకేతికతలను ఒక ఉద్యమంలా నిర్మించడమే లక్ష్యం, కేవలం వ్యవస్థను అమలు చేయడం మాత్రమే కాదు, సమిష్టి బాధ్యత, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని పెంపొందించడం కూడా అవసరం.పట్టణ నీటి నిర్వహణ ఆధునికీకరణలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి స్మార్ట్ వాటర్ మీటర్ల విస్తరణ. దీన్ని మొదటగా ప్రారంభించిన పూణే, బెంగళూరు వంటి నగరాలు ఆకట్టుకునే అద్భుతమైన ఫలితాలను చూశాయి. అమలులోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే, ఈ నగరాలు 15-20% నీటి ఆదాను నివేదించాయి, దానితో పాటు ఆదాయ పునరుద్ధరణలో 25% మెరుగుపడింది. పట్టణ నీటి నిర్వహణలో పునరావృతమయ్యే సమస్య అయిన రెవెన్యూయేతర నీటిలో 35% నుంచి 15%కి తగ్గడం మరింత విశేషమైనది. దక్షిణ ఢిల్లీలోని ఒక పైలట్ ప్రాజెక్ట్ 3,000 గృహాలను కవర్ చేస్తుంది, ఈ చౌరవ నీటి వినియోగంలో 18% తగ్గింపు, బిల్లుల సేకరణలో 32% మెరుగుదలని సాధించిందని బలమైన ఆధారాలు వున్నాయి. బహుశా చాలా స్పష్టంగా చెప్పాలంటే, రోజువారీ నీటి పొదుపు దాదాపు 500,000 లీటర్లకు చేరుకుంది. కస్టమర్ ఫిర్యాదులు 90% తగ్గాయి.నీటి భద్రతకు మార్గం, సవాలుగా ఉన్నప్పటికీ, సానుకూల మార్పు కోసం అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో స్మార్ట్ మీటర్లను పూర్తిగా అమలు చేయడం ద్వారా వార్షికంగా 2.5 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి ఆదా అవుతుంది.పరిరక్షణకు మించి, ఈ విధానం పట్టణ వరదల సంఘటనలను 40% తగ్గించి నీటి పంపిణీలో 30% శక్తి పొదుపును సాధిస్తుందని వాగ్దానం చేస్తుంది. అదనంగా, నీటి సాంకేతిక రంగం వృద్ధి 100,000 కొత్త ఉద్యోగాలను సృష్టించగలదు.భారతదేశ నీటి నిర్వహణ నిర్ణయాలు నేడు దాని భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఈ క్లిష్ట సమయంలో, ఎంపిక మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుత పద్ధతులను కొనసాగించండి. తీవ్రమైన నీటి కొరతకు గురయ్యే ప్రమాదం ఉంది, లేదా స్థితిస్థాపక నగరాలను నిర్మించడానికి వినూత్న పరిష్కారాలను స్వీకరించండి. కోణార్క్ మీటర్స్ వంటి కంపెనీలు నీటి నిర్వహణకు సమగ్ర విధానాలను అందిస్తాయి, నీటి సంరక్షణ, సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే సాధనాలు మరియు సాంకేతికతలను అందిస్తాయి. అటువంటి పరిష్కారాలను ఏకీకృతం చేయడం ద్వారా, నీటి-సురక్షిత భవిష్యత్తు అందుబాటులో ఉంటుంది.

# అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం

- తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్వాడీల్లో చదివించాలి
- వాజేడు, వెంకటాపురం మండలాల అభివృద్ధికి కృషి చేస్తా
- భద్రాచలం నియోజక వర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు





ములుగు జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం దేశానికే ఆదర్శం (ప్లే స్కూల్) అని, మారుమూల ప్రాంతాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం అని భద్రాచలం నియోజక వర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో భద్రాచలం నియోజక వర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పలు రోడ్లు, గ్రామపంచాయితీ భవనం, అంగన్వాడి కేంద్ర భవనాలు నిర్మాణ పనులను శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వాజేడు వెంకటాపురం మండలాల్లోని నూతనంగా వివాహమైన ఆడబిడ్డల కు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ రెండు మండలాల్లో పది నెలల్లోనే 15 కోట్లతో నాగారం ప్రాయపట్ల, మరో ఏడు కోట్లతో ఇంచర్లపల్లి ముత్తారం రోడ్లను మంజూరు చేసుకోవడం జరిగిందనీ ఆన్నారు. రానున్న కాలంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దృష్టి తీసుకెళ్ళి మరిన్ని రోడ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాలైన ఈ మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రోజుల్లో ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్నవారు అక్షరాభ్యాసం చేయించుకోవాలంటే బాసర కు వెళ్తున్నారని, శ్రీమంతాలు కూడా ఖర్చుకు వెనకాడకుండా చేసుకుంటున్నారని, కానీ, పేద వారికి కి ఆ లోటును తీర్చే విధంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ అక్షరాభ్యాసం మరియు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా ఓ వేడుకలా నిర్వహించడం చాలా అభినందనీయం అని ప్రశంసించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం దేశానికే ఆదర్శం (ప్లే స్కూల్) అని,తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చదివించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0-3 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే 03-06 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు పౌష్టికాహారం మరియు ఆటపాటలతో కూడిన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్నీ విధాల మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతున్నాయని, అందులో భాగంగానే ఈ నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని, తల్లి తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందుతున్న ఉచిత విద్యను ప్రోత్సహించాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో %బాూవీ, పీూవీ% పరిధిలో ఉన్న పిల్లలను సాధారణ స్థాయికి తీసుకువచ్చేలా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సౌకర్యాలను ప్రతీ లబ్ధిదారులు సక్రమం గా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, జిల్లా సంక్షేమాధికారిణి శిరీష, ప్రత్యేక అధికారులు సర్దార్ సింగ్, తహశీల్దార్లు వీరభద్రమ్, మండల అభివృద్ధి అధికారులు, సీడీపీఓ ధనలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్లపై ప్రత్యేక శ్రద్ధ

- ప్రజా విజయోత్సవాలు విజయంతం చేయాలి
- కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా నమోదు చేయాలి
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబాబూబాబ్ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మాచారి లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉన్న అన్ని విభాగాల (1221) పాఠశాలలు, (127) వసతి గృహాలు, మొత్తం (1348) ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికల సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన



ప్రజా విజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో1 తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్, టీజీ ఎఫ్డిఎఫ్, పిఆర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, విద్యుత్, హోమ్, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు జమ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ నరేష్, డిహెచ్ఓ మరియన్న, ఈఈ భీమ్లా నాయక్,డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్




జనగామ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రతీ నెల పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శనివారం జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగాం ఆర్డీఓ గోపిరాం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో రేపు 8,9,10 విద్యార్థులకు అన్ని మండల కేంద్రంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల పైన వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు ఉదయం 7 గంటలకు 2కే రన్ ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ 2కే రన్ లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

# జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న డీఈఓను సస్పెండ్ చేయాలి

### ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి చివ్వెంల మండల అధ్యక్షులు కిరణ్



సూర్యాపేట, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడిన సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ ను సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి చివ్వెంల మండల అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓ వార్త విషయమై వివరణ కోరెందుకు, జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వెళ్లిన జర్నలిస్టులపై డీఈఓ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాజంలో జరిగే ఎన్నో విషయాలను ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ వార్తల రాస్తున్న నికాసైన జర్నలిస్టులపై అవమానకరంగా మాట్లాడడం సరికాదన్నారు. జిల్లా అధికారి ప్రవర్తించిన తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, క్రమశిక్షణ చర్యల కింద అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా ఆందోళనలు చేస్తామని అన్నారు.

# డిసెంబర్ 1 నుంచి జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాల కలకలం..

వాజేడు: మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని, ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట, మావోష్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. వాజేడు మండలం చెరుకూరు ధర్మవరం గ్రామాల మధ్యలో శనివారం మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు వెలిశాయి. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన రమేష్ పంచాయతీ కార్యదర్శి, అర్జున్ లను ఇన్ ఫార్మర్ నెపంతో గోడ్డల్లతో నరికి చంపిన మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట కరపత్రాలు వెలిశాయి.

# ఎల్సిడిసి పైన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో లెనిన్ వత్సల్ టోప్పో ఆధ్వర్యంలో ఎల్సిడిసి పైన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను లెప్రసి రహిత జిల్లాగా ప్రకటించాలని, కేసులు లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరిని పరీక్షించా లని మందులు త్వరగా వాడినచో అంగవైకల్యం లేకుండా ఉండొచ్చని పేర్కొంటూ ఈ పక్షోత్సవాలు డిసెంబర్ 2 నుండి 15 వరకు ప్రతి ఇంటింటికి ఆశా కార్యకర్త వెళ్లి ఇంట్లో ఉన్న వారందరికీ చర్మం పైన ఏమైనా మచ్చలు ఉన్నచో అనగా స్పర్శ లేకుండా రాగి వర్ణం గల మచ్చలు ఉన్న వారిని గుర్తించి దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దగ్గరికి పంపించాలని, దీనికి లైన్ డిపార్ట్మెంట్స్ అన్నీ కూడా సహకరించి ఈ కార్యక్రమాన్ని ముందంజలో ఉంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రాజకుమార్ జాదవ్, పురుషోత్తం సీఈఓ, డిపిఓ, డిస్టిక్ పారామెడికల్ ఆఫీసర్ వాలియా, ఎల్లయ్య, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎపిడిమాలజిస్ట్ రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క



ములుగు, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని సీఎం నివాసం వద్ద ఆనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వున్నప్పుడు మొదటి సారిగా తాడ్వాయి మండలం మేడారం నుంచి శ్రీ సమ్మక్క – సారలమ్మ ల సాక్షిగా వారి ఆశీస్సులతో పాదయాత్ర ప్రారంభించిన సందర్భంలో ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కార్నర్ సమావేశ సభలో ప్రసంగిస్తూ గత పాలకులు ఎప్పుడు ఎలక్షన్స్ జరిగిన మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తామని చెప్పి మల్లంపల్లి ప్రజలని మోసాగించారాని కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తా అని బహిరంగ సభ సాక్షిగా మల్లంపల్లి ప్రజలకు ఇచ్చిన మాట కు కట్టుబడి ఆ మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి వర్యులు సీతక్క అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్ధికరించాలని అన్నారు. డిసెంబర్ 1న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలి

### – అధికారులను అదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను అదేశించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, ఆదివారం జరుగనున్న ప్రజా పాలన విజయోత్సవ వేడుక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీ కరణ తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలను విద్యుద్ధికరణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో ని ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు సుభాష్ నగర్ కాలనీలోని, సింగరేణి కమ్యూనిటీ హాలులో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. 1 నుండి. 9వ తేది వరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ప్రతి రోజు చేసిన కార్యక్రమాలను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






వరంగల్ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఇంచార్జి ఆదనవు కలెక్టర్ విజయలక్ష్మితో కలసి శనివారం తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి

### ఫుడ్ పాయిజన్ లపై ముఖ్యమంత్రి స్పందించాలి

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా





ఆత్మకూర్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వం నిధులు పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి మాత్రం నిధులు పెంచకపోవడం వల్ల విద్యార్థులు నాణ్యమైన భోజనం అందడం లేదని, ఒక్క విద్యార్థికి రోజుకు 8 నుంచి 10 రూపాయలు ఇస్తే ఏ రకమైన పౌష్టికాహారం తింటారని, ప్రభుత్వం అందించే పైసలతో కనీసం బయట టి కూడా రావడం లేదని, కానీ అవే డబ్బులతో భోజనం అందించాలని చెప్పడం విద్యార్థులను ఆకలితో ఇబ్బందులు చేయడమే అన్నారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమీక్షా సమా వేశాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, హాస్టళ్లలో వరుస ఘటనలు జరుగుతున్నా అధికారు లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని, నిధులు పెంచాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా జీసీసీ ద్వారా నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని తెలిపారు, జీసీసీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న జీసీసీ మేనేజర్లపై చర్యలు తీసుకో వాలని కోరారు. పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎం.అఖిలేష్, బి. చరణ్, డి.నాగచరణ్, పి. అజయ్, బి.శివమణి, జస్వంత్,లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

### ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్







హన్మకొండ కేయు, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): కాకతీయయూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ 20వ ఆవిర్భావ దినోత్సవ సభ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం నుండి కామర్స్ సెమినార్ హల్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం కామర్స్ సెమినార్ హల్ లో ఏబీఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ అధ్యక్షతన ఆవిర్భావ సభనీ నిర్వహించగా ముఖ్యతిథిలుగా హైకోర్ట్ అడ్వకేట్ గంధం శివ ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ గార్లు హాజరై మాట్లాడుతూ ఏబీఎస్ ఎఫ్ విద్యార్థి సంఘము నిత్యం విద్యార్థులపక్షాన ఉండి విద్యార్థుల సమస్యలపరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అన్నారు ఏబీఎస్ఎఫ్ విద్యార్థులకు ఎప్పటికి అండగా ఉండాలని అన్నారు ఏబీఎస్ఎఫ్ పోరాట ఫలితంగా జిల్లాలో స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు అదేవిదంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుక రావాలనిఅన్నారు అంబేద్కర్ ఫూలే ఆశయాలకోసం విద్యార్థులు పని చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ఎస్ ఎస్ యు హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి ఏబీ ఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ మాజీ ఏబీఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు రచయిత చెల్పూరి శ్రీకాంత్ ఏబీఎస్ఎఫ్ కెయూ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీ రాజ్ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ కెయూ నాయకులు గౌతమ్ మధు విష్ణు అజయ్ రవి కిరణ్ సాయి వెంకటేష్ ప్రతాప్ సూర్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్పీ పై మంత్రి కొండా వ్యాఖ్యలు సరికావు

### – మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### – బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్



సూర్యాపేట, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మంత్రి కొండ సురేఖ చేసిన అసత్యపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆరెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తప్పులను ప్రతిపక్షపు నేతలపై నెట్టడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందని అన్నారు. ఆనాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు ఎప్పుడు కూడా ఇంత దుర్మార్గమైన సంఘటనలు గురుకుల పాఠశాలలో జరగలేదని నిరంతరం గురుకుల విద్యార్థులపై పర్యవేక్షణ ఉండేది అన్నారు. ఎక్కడో మారుమూల తండాలో జన్మించిన మాలవత్ పూర్ణ అనే అమ్మాయిని అతి చిన్న వయసులోనే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ దేశాలకు గిరిజన మహిళా సత్తా ఏంటో చూపించడంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహం టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సహకారం ఎంతగానో ఉందని ప్రభుత్వాలు మారినా కూడా చరిత్రలు మారవని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అసత్య ప్రచారాలు చేయడం ఇప్పటికైనా మంత్రి కొండ సురేఖ మానుకొని ఆమె గౌరవాన్ని కాపాడుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో హరినాయక్ నాగయ్య వీరబాబు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జీ6, జీ5/ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట మండల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈరోజు ఎవరెవరు ఎన్ని ఫారం లు నమోదు చేశారు, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేసారు అని డేటా ఆపరేటర్ లను కలెక్టర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు.

# విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

## ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

ఏటూరునాగారం, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ల ఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్న ఏ మాత్రం కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఇవి విద్యార్థుల హత్యలు కాదు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయి అని వారు అన్నారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్న అధికారులు ప్రభుత్వ మంత్రులు, ముఖ్యమంత్రి ఎవరికి కూడా సోయలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయపడుతున్నారు తప్ప విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం కూడా ఎవరు స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న






భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దానిద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణమవుతున్నారు. కేవలం కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉ ండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు, ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కారం చేయాలని ఈరోజు బంద్ లో డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో బంద్ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్,బట్ట స్వామి, రాకేష్,వంశి తదితరులు పాల్గొన్నారు

# బాలలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): బాలలు సోషల్ మీడియాకు ఎంతదూరంగా ఉంటే అంతమంచిదని, అందుకే సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి బాలల దినోత్సవ వేడుకలను పిల్లలు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలల హక్కుల థీమ్ "బాలల భవిష్యత్తు కొరకు బాలల హక్కుల కొరకై నిలబడదాం" అని తెలియజేస్తూ బాలలకు హెల్త్ అండ్ సేఫ్టీ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలలందరూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాలలో నిర్వహించే పలు కార్యక్రమాలు బాలలకు వారి హక్కులపై అవగాహన కలిగిస్తాయని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే సందర్భంగా బాలలకు శుభాకాంక్షలు తెలిపి హనుమకొండ జిల్లాలోని వివిధ సిసిఐ బాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే గ్రాండ్ మాస్టర్




అర్జున్ ఎరిగైసి మాట్లాడుతూ బాలలలో ఉన్న ప్రతిభను వెలికితీస్తే అద్భుతాలు చేయగలరని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ లో రెండవ స్థానం పొందిన అర్జున్ ను ఘనంగా సన్మానించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇవి. శ్రీనివాస్, కార్పొరేటర్ రావుల కోమల, ప్రాజెక్టు లెవెల్ సిడిపిఓలు స్వాతి, భాగ్యలక్ష్మి, సి డబ్ల్యూ సి మెంబర్స్, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బాల సదనాల నిర్వాహకులు, చైల్డ్ లైన్, డిసిపియు సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, అంగన్ వాడి పిల్లలు, వివిధ పాఠశాలల నుండి 800 మంది చిన్నారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): ధరణి పెండింగ్ దరఖాస్తుల ను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ విద్యా చందనతో కలసి ఆర్డీవోలు, తాసిల్దారులు, జిల్లా అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలి అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉ ంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తులుఏ కారణములు చేతపరిష్కరింపబడలేదో తగిన లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటాఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి




చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లాలు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు. పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలమును విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు స్థలం గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన సదస్సు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు శనివారం కొత్తగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వరాచారి అధ్యక్షతన ఆనందఖని యందు అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఇట్టి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మధ్యాహ్న భోజనం వంట చేసే గ్రూప్ సభ్యులు తప్పనిసరిగా సుచి, శుభ్రత, పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు వంట చేయుటకు ముందుగానే కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడగాలని తలకు టోపీ ధరించి పరిశుభ్రమైన వాతావరణం లో మాత్రమే పాఠశాల ఆవరణలో మాత్రమే భోజనం వండాలని సూచించడం జరిగినది. పాఠశాలకు వచ్చిన బియ్యం ముందుగానే శుభ్రపరుచుకుని ఒక మంచి శుభ్రమైన డబ్బాలో పోసుకొని శుభ్రమైన నీటితో మాత్రమే వంట చేయాలని ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించడం జరిగినది. వంటకు ఉపయోగించే కూరగాయలు సాధారణంగా మునగాకు, కరివేపాకు, చింతాకు స్వయంగా పండించినదైతే చాలా మేలని పిల్లలకు బలాన్ని చేకూరుస్తాయని బయట షాప్ ల ద్వారా తీసుకువచ్చే కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని అందులో పుచ్చులు పురుగులు పట్టినయ లేదా జాగ్రత్తగా చూసి వండాలని పిల్లలకేదైనా అనర్థం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆరోగ్యం బాగోలేని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి భోజనం అందించాల్సిన అవసరం ఉంటేనే అందించాలని లేనియెడల ఉ పాధ్యాయులకు విషయం తెలియపరిచి ఇంటికి పంపించేయాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి,జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఎఫ్ఏఓ శ్రీనివాస్ కొత్తగూడెం మండల విద్యాధికారి యం. ప్రభుదయాళ్ చుంచుపల్లి మండల విద్యాధికారి బి.బాలాజీ, లక్ష్మీదేవిపల్లి పి.కృష్ణయ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడుంబా దాడులలో ముగ్గురి అరెస్ట్





## ఆటో స్వాధీనం చేసుకున్న ఎక్సయిజ్ పోలీసులు

పరకాల, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): శనివారం హన్మకొండ జిల్లా పరకాల మండల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో శాయంపేట మండలం నేరేడుపల్లిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా తయారుచేసి అమ్ముతున్న కడెం రాజమ్మ భర్త రాజయ్య, ఒంటిరు కొమురమ్మ భర్త పోచయ్యలను అరెస్ట్ చేసి వారి వద్దనుండి (40) లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. తరువాత గట్లకనపర్తికి ఆటోలో రవాణా అవుతున్న సమాచారం మేరకు రూట్ వాచ్ చేసి (20) లీటర్లు గుడుంబాను, ఆటోను స్వాధీనం చేసుకొని దుస్సా నాగరాజు తండ్రి రాజయ్య గ్రామం మందరిపేట అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ దాడులలో వై. జ్యోతి ఎస్ఐ, డి. సులోచన ఎస్ఐ, లక్ష్మణ చారి హెడ్ కానిస్టేబుల్, విజయకుమార్ కాన్స్టేబుల్, అఖిల్ కుమార్ కాన్స్టేబుల్ లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న ప్రజాపాలన విజయోత్సవాలు

## కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ జిల్లా, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 2 తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటన లో తెలిపారు. వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ మధ్య కోట కీర్తి తోరణాల ప్రాంగణంలో (డిసెంబర్ 2న) సాయంత్రం 5.00 గంటలకు అలేఖ్య రాష్ట్ర కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగరప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



# విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదు..

## – ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు: ఎస్ఎఫ్ఐ

## – జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్..

భువనగిరి: రాష్ట్రంలో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ నిరసిస్తూ విడాలి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపుమేరకు భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ల, ఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్న ఏ మాత్రం కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం , విద్యార్థుల హత్యలు కాదు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయన్నారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్న అధికారులు ప్రభుత్వ మంత్రులు ,ముఖ్యమంత్రి ఎవరికి కూడా సోయలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయపడుతున్నారే తప్ప విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం ఎవరు స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న




భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దానిద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణమవుతున్నారు .కేవలం కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉ ండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి, ప్రభుత్వ పాఠశాల భవనాలు పూర్తి స్థితుల వ్యవస్థ చేరే వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని గురుకులాలకు,హాస్టల్ నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ ,జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్,నాయకులు మహేష్ , చింటూ,సతీష్, భాను ప్రకాష్ చందు,లోకేష్ కార్తీక్ పాల్గొన్నారు.

# చేనేత సమస్యలపై అధ్యయన యాత్రను జయప్రదం చేయండి..

## – గుండు వెంకటనర్సు.. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి..

భువనగిరి: చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే అధ్యయన యాత్రను జయప్రదం చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు చేనేత కార్మికులను కోరారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో భువనగిరిలో పత్రికా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకు, నవంబర్ 22 న మడికొండ టెక్స్ టైల్ పార్క్ హనుమకొండ నుండి ప్రారంభించిన అధ్యయన యాత్ర డిసెంబర్ 2 న మన జిల్లాలో ఉదయం భువనగిరి నుండి యాదగిరిగుట్ట, రఘునాదపూర్, ఆలేరు, గుండాల, మోత్కూర్, డిసెంబర్ 3న పుట్టపాక, సంస్థనారాయణపూర్, డిసెంబర్ 4న కొయ్యలగూడెం, చౌటుప్పల్, నేలపట్ల, యెల్లంకి, సిరిపురం, రామన్నపేట, బోగారం, వలిగొండ, డిసెంబర్ 5 న, పోచంపల్లికి చేరుకుంటుందన్నారు, ఈ ప్రాంతాలలోని చేనేత నాయకులు, చేనేత




కార్మికులు వారికి స్వాగతం పలుకుతూ, తమ సమస్యలను తెలపాలని కోరారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీదర్ , రాష్ట్ర సీనియర్ నాయకులు బడుగు శంకరయ్య , ముషం నరహరి, పాల్గొంటునారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, గంజి రామచంద్రం, బోడ ఆంజనేయులు ఉన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్...

## 11 రోజుల్లో 5 గురు మహిళలు హతం

హైదరాబాద్: ఒంటరి మహిళలు రైల్లో ప్రయాణం చేస్తున్నారా అయితే అలెర్టగా ఉండండి. ట్రైన్‌లలో ఒంటరిగా ఉన్న మహిళలే అతడి లక్ష్యం.. గొంతు నులిమి చంపి ఒంటి మీద ఉన్న బంగారు నగలు దోచుకెళ్ళడం అతడి నైజాం.. అతడో సైకో కిల్లర్.. తన వైకల్యాన్ని అవకాశంగా మలచుకొని దోపిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలకు తెగబడ్డాడు.. జైలు నుంచి విడుదలైన 11 రోజుల్లోనే 5 హత్యలకు పాల్పడినట్టు గుజరాత్ పోలీసులు నిర్ధారించారు. హరియాణాకు చెందిన రాహుల్ జాట్ అలియాస్ భోలు కర్మవీర్ ఈశ్వర్ జాట్ (29) ఆరాచకానికి కర్ణాటక లోని యాద్గిరి రైల్వే స్టేషన్ లో తెలుగు మహిళ రమణమ్మ బలయ్యారు. రాహుల్ జాట్ అయిదో ఏట పోలియో బారిన పడటంతో ఎడమకాలికి వైకల్యం ఏర్పడింది. 2018-19లో అతనిపై ట్రక్ దొంగతనం, ఆయుధాల రవాణాపై రాజస్థాన్, హరియాణా, యూపీ, ఉత్తరాఖండ్ లో కేసులున్నాయి.ఓ కేసులో జోధ్పూర్ పోలీసులు అతన్ని జైలుకు పంపారు. విడుదలయ్యాక ఈ నెల 14న ఉద్వాడలో పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువతి(19)ని మామిడితోటలోకి లాక్కెళ్లి హత్యాచారానికి పాల్పడ్డాడు. సైకో కిల్లర్ హత్య చేయాలనుకున్నప్పుడు రైలెక్కుతాడు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుంటాడు. అక్టోబరులో మహరాష్ట్ర సోలాపూర్ స్టేషన్లో మహిళను, కైతర్ ఎక్స్ ప్రెస్లో ఓ వృద్ధుడిని, హౌరా స్టేషన్ సమీపంలో హతమార్చాడు. కర్ణాటకలోనూ ఓ ప్రయాణికురాలిని హత్య చేశాడు. పుణె-కన్యా కుమారి ఎక్స్ ప్రెస్ లోనూ ఓ మహిళతో మాటలు కలిపి గొంతుకుతాడు బిగించి చంపేశాడు. వరుస హత్యలతో అప్రమత్తమైన మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, కర్ణాటక, గుజరాత్ పోలీసులు హంతకుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.గుజరాత్లోని ఉద్వాడ స్టేషన్ సమీపంలో ఓ యువతి హత్యాచారం కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మృతదేహం సమీపంలో ఒక సంచిని స్వాధీనం చేసుకున్నారు. అందులో దుస్తులు, తాడు, కత్తిని గుర్తించారు. చుట్టుపక్కల స్టేషన్లలోని 5 వేల సీసీ టీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఉద్వాడ స్టేషన్ లో అనుమానితుడి గుర్తించి, అతడి ఫొటోను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు, జైళ్లకు పంపారు.కర్నూలు జిల్లాకు చెందిన రమణమ్మ కుటుంబం ఉపాధి కోసం కర్ణాటక చేరింది. హైదరాబాద్ లో ఉన్న పెద్ద కూతురుని చూసేందుకు తోర్నగల్ రైల్వే స్టేషన్లో ఈ నెల 23న రాత్రి బెల్గావి-మణగూరు ఎక్స్ ప్రెస్ ఎక్కారు. మరుసటి రోజు ఉదయం అత్తను తీసుకొచ్చేందుకు వెళ్లిన వెంకటేశ్ దివ్యాంగుల కోచ్ లో రమణమ్మ మరణించి ఉండటం గమనించాడు.కేసు నమోదు చేసిన రైల్వేపోలీసులు దర్యాప్తు చేపట్టారు. యాద్గిరి స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆమెను టవల్ గొంతునులిమి హతమార్చిన తరువాత గుజరాత్ లోని వాపి స్టేషన్ చేరినట్టు గుర్తించారు. మృతురాలి ఫోన్ బెంగళూర్ లో స్విచ్ఛాఫ్ చేసినట్టు నిర్ధారించారు. అక్కడి పోలీసులు సీసీటీవీ కెమెరాలు పరిశీలిస్తున్న సమయంలో ప్లాట్ ఫాంపై కుంటుతూ నడుస్తున్న రాహుల్ ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పీటీ వారెంట్‌పై అరెస్ట్ చేసి తీసుకొచ్చేందుకు సికింద్రాబాద్ రైల్వేపోలీసులు గుజరాత్ వెళ్లనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు

# ములుగులో కొత్త మండలం...

వరంగల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది.ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు.ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు.గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి.

### హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు

# డిసెంబర్ 10లోగా యూనిట్లు అందజేయాలి



జయశంకర్ భూపాలపల్లి: పాడిగేదెలు యూనిట్లు వచ్చే నెల 10వ తేదీ వరకు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా నమోదు చేయడం, పాడి గేదెలు యూనిట్లు గ్రౌండింగ్, ఇందిరా మహిళా శక్తి కాంటీన్లు నిర్వహణ, స్వయం సహాయక సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 80 వేలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఇంకనూ ఎవరైనా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు గా నమోదు కాకపోతే అలాంటి వారిని గుర్తించి సభ్యులుగా చేయాలని, 10 మంది ఉంటే నూతన సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు కావాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 15 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉందని అన్నారు. వచ్చే నెల 5వ తేదీన శిల్పారామంలో జరుగనున్న ఎగ్జిబిషన్ లో మన జిల్లాకు 2 స్టాళ్లు కేటాయించారని స్టాళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదేని ప్రమాదం వాటిల్లితే కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం చేకూరేందుకు వీలుగా ప్రతి ఒక్కరినీ ఇన్సూరెన్సులో నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 27 వేల మందిని మాత్రమే నమోదు చేశారని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి మహిళను నమోదు చేయాలని ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలని సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నయా చేతన 3.2 లో చిన్నారి నుండి వయోవృద్ధు ల వరకు వివక్షత లేకుండా చూడాలన్నారు. ఏపీఎం ల విధులు చాలా కీలకమని గ్రామ స్థాయిలో కార్యదర్శి, విఓ, ఆశా విస్తృతంగా ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మరికొన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. డిఆర్డీఏ ద్వారా 30 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండాకొనుగోలు చేయాలని తెలిపారు. 17 శాతం మాయిచ్చర్ ఉంటే జాప్యం. లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన పనులకు సంబంధించిన ధృవీకరణ లు పంపాలని, ఆలస్యం కావడం వల్ల నిధులు చెల్లింపుకు జాప్యం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం మొరంచపల్లిలో మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్న మోకిడి రమ, దయ్యాల పద్మలతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. క్యాంటీన్ నిర్వహణ వల్ల ఖర్చులు పోను ఎంత లాభం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు కావలసినటువంటి సౌకర్యాలను తెలియజేయాలని తెలుపుగా నిర్వాహకులు క్యాంటీన్ మంచిగా నడుస్తుందని ఖర్చులు పోను రోజుకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు మిగులుతున్నాయని తెలిపారు. తాము రెండు నెలల క్రితం క్యాంటీన్ ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వహకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, డిపిఎంలు, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు

# మిర్యాల గూడ నుంచి సైబర్ నేరాలు

నల్గొండ: తెలంగాణలో నమోదు అవుతున్న సైబర్ కేసుల్లో మరో సంచలనం నమోదు అయింది. నేరగాళ్లతో చేతులు కలిపిన తెలుగు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. అనుమానాస్పదంగా ఓ ప్రాంతంలో ఖాతాల్లోకి లక్షల్లో నగదు వచ్చి పడటాన్ని గుర్తించి విచారిస్తే అసలు గుట్టు వెలుగు చూసింది. వేర్వేరు రాష్ట్రాల్లో ఉంటూ వేలి కొనలతోనే వేల మందిని బురిడీ కొట్టించి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. ఇలాంటి సైబర్ కేటుగాళ్లకు నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన వ్యక్తి సహాయం చేస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన కీలక విషయాలను పోలీసులు రాబట్టారు. సైబర్ క్రిమినల్స్‌తో ఉన్న లింక్‌లు మరింతగా తెలుసుకునేందుకు ఆయన్ని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మిర్యాలగూడకు చెందిన అన్నభిమోజు నాగార్జున చారి స్థానికంగా ఓ పార్టీలో తిరుగుతూ లీడర్‌గా చెలామణి అవుతున్నాడు. ఈయనే ముంబైలో ఉంటూ సైబర్ నేరాలకు పాల్పడే వాళ్లకు సహాయం చేస్తున్నట్టు పోలీసులు పసిగట్టారు. అక్కడి నుంచి దుబాయ్‌లో ఉన్న మోసగాళ్లకు కూడా లింకులు ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ఈ మధ్య కాలంలో మిర్యాలగూడకు చెందిన కొందరి అకౌంట్లలో భారీగా నగదు పడింది. రోజుల వ్యవధిలోనే లక్షల్లో నగదు పడటంతో బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చింది. వారు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. విచారణ జరిపిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగు చూశాయి. మిర్యాలగూడలో ఉండే అమాయకుల పేర్లతో నాగార్జున చారీ అకౌంట్లు ఓపెన్ చేయించే వాడు. ముంబైలోని కేటుగాళ్లతో సంబంధాలు పెట్టుకొని ఈ ఖాతాల్లోకి నగదును జమ చేయించే వాడు. ఇందులో కొంత వాటా వాళ్లకు ఇచ్చి మిగతా నగదును నాగార్జున చారీ ఉంచుకునే వాడు.లక్షల రూపాయలు నగదు పడిన ఖాతాలను గుర్తించిన పోలీసులు, వారిని ప్రశ్నించారు. ఎక్కడి నుంచి ఎవరు వేస్తున్నారో తమకు తెలియదని... నాగార్జున చారీ చెప్పడంతో ఇలా చేశామని ఒప్పుకున్నారట. తమకు వాటా కింద కొంత నగదు ఇస్తారని మరికొంత తనే తీసుకుంటారని కూడా వివరించారు. దీంతో అదన్ని మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. అసలు ఈ ఆపరేషన్ ఎలా జరుగుతోంది. ఎక్కడి నుంచి ఎలా ఆపరేట్ చేస్తారనే విషయాలపై నాగార్జున చారీని పోలీసులు గ్రిల్ చేస్తున్నారు. మిర్యాలగూడ టు దుబాయ్ వయా ముంబై అన్నట్టు ఈ కేసు దర్యాప్తు సాగుతోంది.

# అర్హులందరు ఓటు నమోదు చేసుకోవాలి.

జయశంకర్ భూపాలపల్లి: జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మంగిలాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో యువతీ, యువకులకు ఓటు హక్కు నమోదుపై స్వీప్ లో భాగంగా 2 కే రన్ నిర్వహించారు. క్రీడా మైదానం నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు చేపట్టిన 2 కే రన్ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మంగిలాల్ మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు, చిరునామా మార్పు, పోలింగ్ కేంద్రం మార్పు, మరణించిన వ్యక్తుల ఓటు హక్కు తొలగింపు చర్యలకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించినట్లు వివరించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటరు జాభితా, ఓటరు గుర్తింపు కార్డులో గుర్తించిన వ్యత్యాసాలు తొలగింపు, ఓటరు జాబితాలో నాణ్యతలేనట్లు గుర్తించిన ఫోటోలకు బదులుగా నాణ్యత గల ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. 1.1.2025వ తేదీని ఎన్నికల సంగం ప్రామాణికంగా తీసుకుని నూతన ఓటరు నమోదు, ఓటరు జాభితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రం మార్పు, మరణించిన వ్యక్తుల ఓటు హక్కు తొలగింపు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయనపేర్కొన్నారు. 29.10.2024 నుండి 28.11.2024 వరకు స్వీకరించిన అభ్యంతరాలు అభ్యంతరాలను 24.12.2024వ తేదీ వరకు పరిష్కరించి 1.1.2025వ తేదీన ఎన్నికల సంగం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తుందని, 6.1.2025 తేదీన తుది ఓటరు జాభితా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఓటు హక్కు నమోదుతో పాటు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించు కుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిటీలు అబ్బాస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు......

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### డిసెంబర్ 6న వైద్యారోగ్య శాఖ మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం : డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిసెంబర్ 6న జిల్లాలో జరిగే వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిసెంబర్ 6న ఉదయం 10-30 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యరోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

వైద్య శాఖ పని తీరు, మన దగ్గర ఉన్న వైద్య ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై సర్కార్ కసరత్తు

### – జనవరి 14న నోటిఫికేషన్ ఎన్నికలు ఎప్పుడంటే..!

హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు సర్కార్ కసరత్తు మొదలుపెట్టింది 2025 జనవరి 14వ తేదీన నోటిఫికేషన్ వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. ఫిబ్రవరి 2వ వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.మొత్తం 3 దఫాలుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పంచాయతీరాజ్ వ్యవస్థలో కూడా కొన్ని కీలక మార్పులు చేయాలని సర్కార్ నిర్ణయించింది. కనీసం ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం కొన్ని మండలాల్లో ముగ్గురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ బిల్లు తెచ్చే యోచనలో సర్కార్ ఉంది.

2024, ఫిబ్రవరి నెలతోనే తెలంగాణలో సర్పంచ్?ల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ఇన్?ఛార్జ్?ల పాలన నడుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరగబోతున్న తొలి సర్పంచ్ ఎన్నికలు ఇవే కావటం గమనార్హం. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. ప్రత్యేకాధికారుల పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.

# డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### – ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలీ

### – సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి

### – డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి

### – డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం: జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందు బాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి, ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యూ.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేములోనే... అంతా ఉంది

## మళ్లా టీఆర్ఎస్ తోనే వైభవమా

మెదక్: తెలంగాణ రాష్ట్ర సమితి. ఈ పార్టీ 2001లో ప్రారంభమైనప్పటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో..తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రాజకీయంగా సత్తా చాటుతూనే వచ్చింది. అయితే జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించిన గులాబీ బాస్ రెండేళ్ల ముందు పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. ఆ తర్వాత గులాబీ పార్టీకి పరిస్థితులు అంతగా కలసి రాలేదు. వరుస పెట్టి ఓటములతో పాటు..ప్రజలతో గ్యాప్ వచ్చిందని..

పార్టీ గ్రాప్ పడిపోయిందని పలు రకాల అభిప్రాయాలు గులాబీ పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ పేరును..టీఆర్ఎస్‌గా మార్చితే ఎలా ఉంటుందని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.పార్టీ పేరు మార్పు తెలంగాణ ప్రజల నుంచి దూరం చేసిందన్న అభిప్రాయాన్ని అంతర్గత సమావేశాల్లో కీలక నేతలు వ్యక్తం చేశారట. అసెంబ్లీ ఎన్నికల తర్వాతే ఈ అంశంపై చాలా జరిగింది. పార్టీ పేరు మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా చేయాలన్న డిమాండ్ కూడా అప్పటి నుంచో తెరపైకి వచ్చింది. అయితే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాల తర్వాత కారు పార్టీలో పేరు మార్పు చర్చ మళ్లీ జోరందుకున్నట్లు తెలుస్తోంది. రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై గులాబీ నేతలు స్పందించిన తీరు చూస్తుంటే తెలంగాణ వాదమే పార్టీకి బలమని భావిస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రాంతీయ పార్టీలే దేశంలో బలంగా ఉన్నాయని అంటున్నారు బీఆర్ఎస్ కీలక నేతలు. అంతే బీజేపీని ప్రాంతీయ పార్టీలే అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్ పూర్తిగా విఫలమైతుందన్న వాదనను కూడా తెరపైకి తెచ్చారు.తెలంగాణలో కూడా తెలంగాణ వాదం తమ పేటెంట్‌గా గులాబీ పార్టీ భావిస్తుంది. ఈ కారణంగానే తెలంగాణ వాదాన్ని కొనసాగించేలా పార్టీ కార్యాచరణను అమలు చేయనుంది. పార్టీ కార్యకర్తల సమావేశాల్లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్ జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో..తెలంగాణ వాదులంతా ఒక్కటిగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు కేటీఆర్. మహారాష్ట్రలో బీజేపీ నినాదమైన భటెంగేతో..కటెంగే అన్న నినాదం మారుమోగుతోంది. గులాబీ పార్టీ ఈ నినాదాన్ని రాష్ట్రంలో అందుకుంది. తెలంగాణ వాదం నుంచి కార్యకర్తలు విడిపోతే..చెడిపోతామంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశం అవుతున్నాయి.పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కవిత తెలంగాణ జాగృతి పేరుతో గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు. పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడంతో జాగృతిని కూడా భారత జాగృతిగా మార్చి జాతీయ స్థాయిలో మహిళా రిజర్వేషన్ల కోసం ఆందోళన కూడా చేశారు. రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత భారత జాగృతి కూడా తెలంగాణ జాగృతి పేరుతోనే ప్రజల్లోకి వస్తుంది. ఈ మధ్యే పొలిటికల్ గా యాక్టివ్ అయిన కవిత తెలంగాణ జాగృతి పేరుతోనే బీసీ రిజర్వేషన్లపై కులగణన కమిటీకి వినతిపత్రం ఇచ్చారు.ఈ పరిణామాలు చూస్తుంటే భారత రాష్ట్ర సమితి పేరును నామమాత్రంగానే వాడుకునేలా గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర సమితి అని పార్టీ పేరు మార్చాలని భావిస్తున్న టెక్నికల్‌గా అది సాధ్యం కాదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే విషయాన్ని గులాబీ బాస్ కూడా ఆ మధ్య స్పష్టం చేశారు. అయితే పార్టీ పేరు మారకపోతే తెలంగాణ సెంటిమెంట్‌నే తమ అస్త్రంగా మలుచుకునేందుకు గులాబీ పార్టీ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

# తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**- పొరుగు రాష్ట్రం ధాన్యం మన రాష్ట్రంలోకి రాకుండా చెక్ పోస్ట్ వద్ద కట్టుదిట్టంగా విధుల నిర్వహణ**

**- మధిరలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మధిర ప్రాంత పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మధిరలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, సీసీఐ ద్వారా దెందుకూరు లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం, మధిర మండలం సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ , ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యమైన ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు వ్యవసాయ శాఖ నుంచి సమాచారం అందుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా సాయంత్రం 6 గంటల లోపు వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేయాలని పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, రైతులందరూ పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు.మన పొరుగు రాష్ట్రాలలో సన్న రకం ధాన్యానికి బోనస్ లేనందున మన రాష్ట్రంలో వచ్చి అమ్మే ప్రయత్నం చేస్తారని, రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట మధిర మండల తహసీల్దార్ ఆర్. రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూ తూ మంత్రంగా కులగణన

హైదరాబాద్: లంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభమయింది. ఈ నెల మొదటి వారంలో ప్రారంభమయిన కులగణన కార్యక్రమం ప్రభుత్వం ఆశించినంత రీతిలో జరగడం లేదని సమాచారం. అనేకమంది సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారని, వాస్తవ సమాచారాన్ని తెలపకుండా దాట వేస్తున్నారని అందుతున్న సమాచారం బట్టి తెలుస్తుంది. దీంతో అసలు కులగణన వల్ల నిజాలు బయటకు వస్తాయా? ప్రభుత్వానికి వాస్తవాలు తెలుస్తాయా? అన్న సందేహం కూడా పాలకుల్లో నెలకొంది. నిజానికి బీసీ కులాల కోసం కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నెల 30వ తేదీ వరకూ కులగణన సర్వే చేయనుంది. ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా నియమించారు. అయితే ఎక్కువ ప్రశ్నలు ఉండటంతో పాటు వ్యక్తిగత ప్రశ్నలు కూడా అనేక అనుమానాలకు కారణమవుతున్నాయి. ఆస్తుల వివరాలతో పాటు అనేక అంశాలను ఎన్యుమరేటర్లు వేస్తుండటంతో ప్రజలు చెప్పేందుకు నిరా?కరిస్తున్నారు. ప్రధానంగా ఆధార్ కార్డుతో పాటు ఫోన్ నెంబరు ఇచ్చేందుకు ప్రజలు వెనుకాడుతున్నారు. ఏసీ, ఫ్రిజ్ వంటి వివరాలను కూడా అడుగుతుండటంతో కొన్ని అనుమానాలు కలుగుతున్నాయి. తమకు పూర్తి స్థాయిలో వివరాలు చెబితే సంక్షేమ పథకాలను కట్ చేస్తారేమోనన్న భయంతోనే ఈ రకమైన ప్రశ్నలకు సమాధానాలను ప్రజలు దాట వేస్తున్నట్లు తెలిసింది. తమ ఆస్తుల గురించి మీకెందుకు? ఆధార్ నెంబరు అవసరమేంటి? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వెనువెంటనే వస్తుండటంతో ఎన్యుమరేటర్లు కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. సమాధానాలు చెప్పడం కంపల్సరీ కాకపోవడంతో సర్వే కు వెళ్లిన వారు కూడా ఇక చేసేదేమీ లేక వారు చెప్పిన సమాధానాలను నోట్ చేసుకుని వెనుదిరుగుతున్నారు. అయితే రాష్ట్రంలో 97 శాతం సర్వే పూర్తయిందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, హైదరాబాద్ నగరంలో మాత్రం సర్వే నత్తనడకన సాగుతుంది. ? ఎప్పుడైనా ఎవరైనా తమ వ్యక్తిగత వివరాలను ఇచ్చేందుకు ప్రజలు ఇష్టపడరు. అది ప్రభుత్వమైనా కావచ్చు. ప్రయివేటు సంస్థ అయినా కావచ్చు. తమ పొలాలు, ఇల్లు వంటి వివరాలు చెబితే వచ్చే పథకాలు అందవని, తెలుపు రంగు రేషన్ కార్డు కూడా రద్దవుతుందేమోనన్న ఆందోళనతో అనేక మంది పూర్తి స్థాయిలో వివరాలు చెప్పేందుకు నిరాకరిస్తున్నారు. మరొక వైపు సర్వే వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆ విషయాన్ని ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. తాము సమాధానం చెప్పిన తర్వాత జరిగే నష్టానికి ఎవరు బాధ్యులంటూ తిరిగి ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణలో గత కొంతకాలంగా జరుగుతున్న కులగణన సర్వే ఆశించిన లక్ష్యాన్ని సాధిస్తుందా? అన్న అనుమానాలు అధికార పార్టీలోనూ నెలకొనడం విశేషం. ప్రధానంగా హైదరాబాద్ వంటి నగరాల్లో పూర్తి వివరాలు ఇవ్వడం లేదని తెలిసింది.

# విద్యార్థులకు మహిళల భద్రతపై, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించిన షి టీం



మంథని: మంథని మండలం ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ తోపాటు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ శ్రీలత ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని: గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, ఖాన్ సాయిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో కేంద్రాలను సకాలంలో ప్రారంభించుకున్నామని అన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నప్పుడు రైతుల బాధలకు చలించి సన్న వడ్లకు బోనస్ ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఖాతాల్లో రూ.500బోనస్ జమ చేస్తుండటం పట్ల రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళు సక్రమంగా జరిగేందుకు సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, నాయకులు ఎడ్ల సత్యనారాయణ, జాగిరి సదానందం, దాసరి గట్టయ్య, కారెంగుల తిరుపతి, మంథని లింగయ్య, కుడుదుల కోటయ్య, మహదేవ్, దాసరి వెంకన్న, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

**-ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్ కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చుని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్న ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు. భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ , సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

# గురుకులాల మీద రాజకీయాలు చేయొద్దు

**- బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్**

**- మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ**



సిద్ధిపేట: గురుకులాల మీద పాలిటిక్స్ చేయొద్దని, గతంలో కిరాయిలు ఇవ్వలేక, మెస్ చార్జీలు ఇవ్వలేక ఇబ్బందులు పెట్టారని, భవిష్యత్‌లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను గురువారం మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలో పాఠశాల గ్రౌండ్, వంటగది, బాత్‌రూమ్స్, వంటగదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అప్పటికే తయారుచేసిన అన్నం, కూరలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో.. విద్యాబోధన ఎలా ఉందని, ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగుతుందా అని ఆరా తీశారు. విద్యార్థులకు విధిగా హెల్త్ చెకప్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 50 శాతం రెంట్లు పూర్తి చేశామని, యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలని, ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిందని, ఆహార నాణ్యతలో లోటు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్‌లను జిల్లా కమిటీలు వేస్తున్నట్టు చెప్పారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో డీఎంహెచ్వో, డీఆర్డీఓ, డీపీఓ, స్థానిక పంచాయతీ సెక్రటరీలతో కలిసి మండల స్థాయిలో మరో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కమిటీలు ప్రతి 15 రోజులకోసారి ఈ కమిటీ హాస్టల్స్‌ను విజిట్ చేయాలని ఆదేశించారు. ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో మునగ, జామ, కరివేపాకు తదితర అవసరమైన చెట్లను పెంచాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే ప్రిన్సిపల్స్.. జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఫుడ్ పాయిజన్‌కు అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఉపాధ్యాయులు ధైర్యం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వంకు ఏమైనా సూచనలు చేయాలని, అంతేకానీ విద్యార్థుల మీద రాజకీయం చేయొద్దని, విద్యార్థి నాయకునిగా అన్నిటి మీద కన్సర్న్ ఉందని ప్రతిపక్షాలకు సూచించారు.

# టెక్నాలజీతో ఫోన్ దొంగలకు చెక్

కరీంనగర్: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాదిలో 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి బాధితులకు అప్పగించారు,విధానం ఉపయోగించి పోయిన, చోరీకి గురైన ఫోన్ల అచూకీ కనిపెట్టేశారు. ఇలా భారీ సంఖ్యలో ఫోన్లను స్వాధీనం చేసుకుని అసలు యజమానులకు అప్పగిస్తున్నారు.మీ మొబైల్ ఫోన్ పోయిందా.. లేకుంటే ఎవరైనా కొట్టేశారు.. ఏమాత్రం చింతించకండి. సమీపంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే చాలు..విధానం ఉపయోగించి పోయిన ఫోన్ దొరకబట్టి ఇచ్చేస్తారు. అలా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాదిలో 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి బాధితులకు అప్పగించారు.గతంలో ఫోన్ పోయిందంటే ఇక దొరకదు అనే అభిప్రాయం ఉండేది. ఫోన్ పోయిందంటే సర్వం కోల్పోయినట్లు ఫీల్ అయ్యేది. కానీ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ ఎక్కడ పోయినా మళ్లీ మన చేతికి అందే సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ నెలలో అఇఎఖీ విధానం అందుబాటులోకి రావడంతో దాన్ని ఉపయోగించి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాది కాలంలో పోయిన 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి సంబందికులకు అప్పగించారు.కరీంనగర్ సైబర్ క్రైమ్ సెల్ పోలీసులు ఒకే రోజు 162 మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధితులకు అప్పగించారు. కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య ఆధ్వర్యంలో కరీంనగర్లో 162 మందికి, హుజురాబాద్ లో 50 మందికి ఫోన్ లను అందజేశారు పోలీసులు. అఇఎఖీ ఆధునిక సాంకేతిక వినియోగం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు గుర్తించడం గతంలో కంటే సులభతరం అవడమే కాకుండా మంచి ఫలితాలను అందిస్తున్నా మని ఏసిపి కాశయ్య తెలిపారు.ఈ విధానాన్ని ఉపయోగించి ఇప్పటి వరకు కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పోగొట్టుకున్న 1206 మంది మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధ్యులకు అప్పంగించటం జరిగిందని తెలిపారు. సెల్ ఫోన్ లను కనిపెట్టేందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.

# టెన్త్‌లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి

- ఇకనుంచి విద్యార్థులకు మార్కులు
- 20 ఇంటర్నల్ మార్కుల విధానం ఎత్తివేత
- 100 మార్కులకు 'పది' పరీక్షలు
- 24 పేజీల బుక్‌లెట్ అందజేత
- ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అమలు
- విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్: పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పదో తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికింది. విద్యార్థులకు ఇక నుంచి మెమోలో గ్రేడింగ్‌కు బదులుగా మార్కులు ఉండనున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్రంలో 2010 నుంచి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి విద్యార్థుల మెమోలో మార్కులకు బదులుగా గ్రేడింగ్‌ను ఇస్తున్నారు. అంటే 92 నుంచి వంద మార్కులొస్తే ఏ1 గ్రేడ్, 91 నుంచి 83 మార్కులొస్తే ఏ2 గ్రేడ్, 82 నుంచి 75 మార్కులొస్తే బీ1 గ్రేడ్, 74 నుంచి 67 మార్కులొస్తే బీ2 గ్రేడ్, 66 నుంచి 59 మార్కులొస్తే సీ1 గ్రేడ్, 58 నుంచి 51 మార్కులొస్తే సీ2 గ్రేడ్, 50 నుంచి 43 మార్కులొస్తే డీ1 గ్రేడ్, 42 నుంచి 35 మార్కులొస్తే డీ2 గ్రేడ్‌ను కేటాయిస్తారు. 34 అంతకంటే తక్కువ మార్కులొస్తే ఈ గ్రేడ్‌ను కేటాయిస్తారు. అంటే వారు ఫెయిలైనట్టుగా భావించాల్సి ఉంటుంది. పదో తరగతి విద్యార్థులకు 2010కి ముందు మార్కుల విధానమే మళ్లీ అమల్లోకి రానుంది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి వంద మార్కులకు పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సబ్జెక్టులోనూ ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో 20 మార్కులను కలిపే విధానాన్ని ఎత్తేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసారి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్ ఇవ్వాలనే మరో నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ మరో ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటివరకూ పదోతరగతి పబ్లిక్ పరీక్షలను ఎస్ఎస్‌సీ బోర్డు 80 మార్కులకు నిర్వహిస్తున్నది. ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో పాఠశాలలే విద్యార్థులకు 20 మార్కులను ఇస్తాయి. ఈసారి అలాకాకుండా వంద మార్కులకు పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ మెయిన్ ఆన్సర్ షీట్ (నాలుగు పేజీలు)తో పాటు అదనంగా నాలుగు పేజీల ఆన్సర్ షీట్ ఇస్తున్న విషయం విదితమే. ఈ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షల నుంచి సైన్స్ మినహా మిగతా ఐదు పరీక్షలకు 24 పేజీల ఒకే బుక్‌లెట్‌ను ఇవ్వనున్నారు. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున వేర్వేరుగా బుక్‌లెట్‌లను ఇవ్వనున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు-2025 నుంచే ఈ విధానం రాష్ట్రంలో అమల్లోకి రానుంది. ఈ మేరకు డీఈఓలు, డిప్యూటీ డీఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు, పదోతరగతి విద్యార్థులకు విద్యాశాఖ సమాచారాన్ని పంపింది.

# కలకలం రేపుతున్న పెద్ద పులి

అదిలాబాద్: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. వాంకిడి మండలంలోని దాబా శివారులో గత రెండు రోజుల క్రితం పశువులపై పెద్దపులి దాడి చేసింది. పులిదాడితో అడవిలో పశువులు మేపుతున్న కాపర్లు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పశువులపై పెద్దపులి దాడి చేసిన సమయంలో అక్కడి దృశ్యాలను గాయపడ్డ పశువులను తమ సెల్ ఫోన్ ద్వారా విడియో తీశారు. పులి పశువులపై దాడి చేసి... సమీపంలోనే ఉండి చూస్తుందని, వారు వీడియో తీస్తున్న క్రమంలో మాట్లాడుకుంటున్నారు. ఆపై కేకలు గట్టిగా వేయగా పులి అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది అని చెబుతున్నారు. ఈ విషయమై ఆసిఫాబాద్ అటవీ శాఖ అధికారి గోవించంద్ సర్దార్ మాట్లాడుతూ. ఆయన మహారాష్ట్ర మీదుగా వాంకిడి, ధాభా సరిహద్దులో పులి సంచారం వాస్తవమేనన్నారు. పులి సంచరించి పశువులపై దాడి చేసిందని చెప్పారు. పులి పాదముద్రలు సేకరించి అక్కడ ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పులి మహారాష్ట్ర వైపు నుండి వచ్చిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఆసిఫాబాద్ చంద్రపూర్ వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కనే పెద్దపులి అక్కడి స్థానికులకు కనిపించింది. ఆదివాసీల దేవస్థానపు జెండా వద్ద అక్కడే తిరుగుతూ అక్కడి నుండి అటవీ ప్రాంతం వైపు పెద్దపులి వెళ్ళింది. పెద్దపులిని చూసిన స్థానికులు వాహనంలో నుండి సెల్ ఫోన్ ద్వారా పెద్దపులి వీడియోను చిత్రీకరించారు. తమకు పులి కనిపించిందని వారి మిత్రులకు సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో షేర్ చేశారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, అటు కేరామరి ప్రాంతంలోనూ మరొక పులి సంచరిస్తోందని అటవీశాఖ అధికారులు తెలిపారు. కెరామేరి రేంజ్ అధికారి మజరుద్దీన్ వివరణ ఇచ్చారు. తమ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచరిస్తుందని ఇదివరకి చెప్పిన విషయం తెలిసిందే.. అయితే ఆ పులి ఇప్పుడు అనార్‌పల్లి , దేవాపూర్, అడ్డేసరా, చింతకర్ర, సోమ్లా నాయక్ తండా మార్గం మధ్యలో సంచరిస్తుందని, పెద్దపులి సంచారం నేపథ్యంలో సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పంట చెలలో విద్యుత్ కంచెలను తొలగించేలా. వారికి అవగాహన కల్పిస్తూ... పులి సంచరిస్తున్న తరుణంలో వ్యవసాయ రైతులు.. పత్తి ఏరే కూలీలు.. జాగ్రత్తగా ఉండాలని, గుంపులు గుంపులుగా తమ పనులు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత కొన్ని రోజుల నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావాసులను పులులు ఆందోళన కు గురిచేస్తున్నాయి. వీటికి తోడు మహారాష్ట్ర నుంచి వచ్చిన జానీ సైతం అటవీశాఖ అధికారులతో పాటు ప్రజలను టెన్షన్ పెట్టింది. పులుల భయంతో రైతులు, గ్రామస్తులు సాయంత్రం వేళ, రాత్రిపూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

# అదనపు కలెక్టర్లు ఆర్డీఓలకు ధరణి పవర్స్

## సర్క్యులర్ జారీ చేసిన సీసీ ఎల్ఏ

హైదరాబాద్: ధరణి పోర్టల్‌కు వచ్చిన వివిధ కేటగిరీల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా వాటికి తుది ఆమోదం తెలిపే అధికారాలను అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలకు కట్టబెడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను ప్రకటిస్తూ భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ సీసీఎల్ఏ, నవీన్‌మిట్టల్ ఈ నెల 26న సర్క్యులర్ జారీచేశారు. ధరణి కమిటీ సిఫారసుల అమల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నారు.

అదనపు కలెక్టర్లకు 4 కొత్త అధికారాలు

అదనపు కలెక్టర్లు రెవెన్యూ, కొత్తగా ధరణి సాఫ్ట్‌వేర్‌లోని నాలుగు మాడ్యూల్స్‌కు తుది ఆమోదం తెలిపే అధికారం పొందనున్నారు. మ్యూటేషన్ దరఖాస్తులు టీఎం3, పీపీబీ-కోర్టు కేసు టీఎం24, ఇళ్లు ఇంటి స్థలంగా పేరు ఉన్న సందర్భంలో పీపీబీ,నాలా కన్వర్షన్ జారీ టీఎం31, పాస్‌బుక్‌లో తప్పుల దిద్దుబాటు పేరు మార్పు, టీఎం33, కు సంబంధించిన దరఖాస్తులకు ఆయన స్థాయిలోనే పరిష్కరిస్తారు. ఈ ప్రక్రియకు సంబంధించిన విధివిధానా లను సైతం సీసీఎల్ఏ ప్రకటించింది. తొలుత తహసీల్దార్లు దరఖాస్తుదారులను విచారించి తమ ఆదేశాలను అప్‌లోడ్ చేయడం ద్వారా వారి దరఖాస్తులను ఆర్డీ ఓలకు పంపించాలి. ఆర్డీఓలు దరఖాస్తు లను పరిశీలించి తమ ఆదేశాలను అప్‌లోడ్ చేయడం ద్వారా అదనపు కలెక్టర్లకు ఫార్వ ర్డ్ చేయాలి. తహసీల్దార్, ఆర్డీఓ సిఫారసుల ఆధారంగా అదనపు కలెక్టర్లు దరఖాస్తులను ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. ఒకవేళ దరఖాస్తు లను తిరస్కరిస్తే అదనపు కలెక్టర్లు అందుకు సరైన కారణాలు తెలపాలి.

ఆర్డీఓలకు మరిన్ని అధికారాలు:

ఆర్డీఓలకు ఇప్పటికే ఉన్న ధరణి మాడ్యూల్ అధికారాలకు అదనంగా మరో నాలుగు మాడ్యూల్స్‌కు తుది ఆమోదం తెలిపే అధికారాన్ని ప్రభుత్వం కట్టబెట్టింది. అసైన్డ్ భూములతో సహా పట్టా భూముల వారసత్వ బదిలీ దరఖాస్తులు, టీఎం4 పెండింగ్ నాలా దరఖాస్తులు టీఎం27, సర్వే నెంబర్ డిజిటల్ సైనింగ్ టీఎం 33, సర్వే నెంబర్ డిజిటల్ సైనింగ్ జీఎల్ఎం, దరఖాస్తులకు తుది ఆమోదం తెలిపే అధికారాన్ని వారికి కల్పించింది. గత ఫిబ్రవరి 28న ప్రకటించిన గడువుల్లోగానే దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించింది.

# భోజన నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: స్పెషల్ ఆఫీసర్

దామరచర్ల: మధ్యాహ్నం భోజనం నిర్వహణలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి ఎం పత్యా నాయక్ తెలిపారు. దామరచర్ల లోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహార పదార్థాలను రుచి చూశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్రత వాతావరణ వలన విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. మూత్రశాలలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్, ఇన్చార్జి ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాల నిర్వహణలో



భాగంగా మధ్యాహ్న భోజనముతోపాటు మూత్రశాలను విధిగా పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచే విధంగాచర్యలు తీసుకోవాలని సూచిం చారు.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

ఢాకా: బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశంలో హిందువుల పై దాడులు కొనసాగుతున్నాయి. షేక్ హసీనాపై నిరసనలో భాగంగా అక్కడి హిందువులపై దుండగులు దాడిచేశారు. షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత కూడా దాడులు కొనసాగాయి. ఇక ఇప్పుడు ఇస్కార్‌పై నిసేధం విధించే కుట్ర జరుగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ కరువైంది. తరచూ దుండగులు మైనారిటీలు అయిన హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. తాజాగా బంగాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేశారు. దీనిపై హిందువులు భారీగా నిరసన తెలిపారు. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్‌ను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇస్కాన్ అసాంఘిక చర్యలకు పాల్పడుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన కోర్టు శాంతిభద్రతలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఉద్రిక్తతలు పెరగకుండా చూడాలని ఆదేశించింది. నెల క్రితం చిన్మయ్ కృష్ణదాస్ ఓ ర్యాలీలో బంగ్లాదేశ్ జెండాను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదులు కూడా అందాయి. దీంతో కృష్ణదాస్‌ను ఢాకా విమానాశ్రయంలోనే పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఆ దేశంలో మైనారిటీలపై దాడులు ఆగడం లేదు. తాజాగా ఇస్కార్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ బంగాలదేశ్‌లోని ఇస్కాన్‌తోపాటు హిందువులకు ముఖ్యమైన వ్యక్తిగా మారారు. ఆదేశంలో ఇస్కాన్ సంస్థ గురించి ప్రచారం చేశాడు. బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా తగ్గుతున్న సమయంలో హిందువుల గురించి హిందూ ధర్మం గురించి అవగాహన కల్పించేలా ఇస్కాన్ కృషి చేస్తోంది. ఇవీ తాత్కాలిక ప్రధాని మహ్మద్ యూనిస్‌కు నచ్చడం లేదు. దీంతో ఆయన ఇస్కాన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దీనిని నిషేధించాలని భావిస్తున్నారు. ఇస్కాన్ అనేది శ్రీకృష్ణుడి గురించి ప్రజలకు అవగాహన కల్పించే సంస్థ. భగవద్గీత సందేశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లేందుకు కృషి చేస్తోంది. స్వామి శ్రీల ప్రభుపాద ఈ ఇస్కాన్ సంస్థను 1966 జూలై 11న స్థాపించారు. ఈ ఇస్కాన్‌ను ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇది హరేకృష్ణ హరేరామ ఆలయంగా సాధారణ ప్రజల్లో గుర్తింపు పొందింది. ఇస్కాన్ ఆలయాలో భారత్‌తోపాటు అమెరికా, రష్యా, బ్రిటన్, పాకిస్తాన్‌లో కూడా ఉన్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా 108 ఆలయాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లోని ఢాకా, రాజ్‌షాహి, చిట్టగాంగ్, సిల్హెట్, రంగ్‌పూర్, ఖుల్నా, బరిషల్, మైమెన్‌సింగ్‌లలో ఇస్కాన్ ఆలయాలు ఉన్నాయి.

# మేడరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

వరంగల్: మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి ముఖ్యమైన 10 అంశాలు ఇలా ఉన్నాయి. మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు. దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

# మారిపోయిన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్

హైదరాబాద్: అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద.. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు.. సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 1275 స్టేషన్‌లను అభివృద్ధి చేయడానికి.. రైల్వే మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 2023లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌ను ప్రారంభించింది. 'అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్ట్ వ్యయం 26.6 కోట్లు. త్వరలో అభివృద్ధి చేయనున్న హైటెక్ సిటీ స్టేషన్ ప్రతిపాదిత డిజైన్‌లు విడుదల చేస్తున్నాం' అని సౌత్ సెంట్రల్ రైల్వే ట్వీట్ చేసింది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో తెలంగాణలోని హైటెక్ సిటీ, నాంపల్లి, సికింద్రాబాద్, మలక్‌పేట్, మల్కాజ్‌గిరి, హఫీజ్‌పేట్, ఉప్పుగూడ, బేగంపేట్, ఉమ్దానగర్, యాకుత్‌పురా, మేడ్చల్, జడ్చర్ల, కరీంనగర్, కాజీపేట జంక్షన్, జనగాం, కాచిగూడ, తాండూర్, వికారాబాద్, ఆదిలాబాద్, బాసర, భద్రాచలం రోడ్, మిర్యాలగూడ, నల్లగొండ, గద్వాల్, కామారెడ్డి, ఖమ్మం, లింగపల్లి, మధిర, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, రామగుండం, షాద్‌నగర్, శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ, వరంగల్, రాయగిరి (యాదాద్రి), జహీరాబాద్ స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. తొలి విడతలో హైటెక్ సిటీ, నాంపల్లి, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మహబూబాబాదాద్, మలక్ పేట, మల్కాజ్‌గిరి, ఉప్పుగూడ, హాఫీజ్‌పేట, కరీంనగర్, రామగుండం, ఖమ్మం, మధిర, జనగామ, యాదాద్రి (రాయగిరి), కాజీపేట జంక్షన్, తాండూరు, భద్రాచలం రోడ్, జహీరాబాద్, ఆదిలాబాద్ స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేలా, రైల్వే స్టేషన్ల రూపురేఖలు మార్చేందుకు ఈ స్కీమ్ కింద నిధులు కేటాయిస్తున్నారు. ఈ పథకం కింద తొలి విడతలో ఏపీలోని 11 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయనున్నారు. భీమవరం టౌన్, ఏలూరు, కాకినాడ టౌన్, అనకాపల్లి, నర్సాపురం, నిడదవోలు, సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, ఒంగోలు, తెనాలి, తుని రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేయనున్నారు. ఈ స్టేషన్లలో విశాలమైన ప్లాట్‌ఫాంలు, 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ వంతెనలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ఫర్నీచర్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

# సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

## – సోమ మల్లారెడ్డి మండల కార్యదర్శి

గోవిందరావుపేట : సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు . నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు . సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు . ములుగు జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సీపీఐ(ఎం) పార్టీ మహాసభలు డిసెంబర్ 6, మరియు 7 తేదీలలో ఏటునాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు . డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు .ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం ,వంక నాగేష్ ,కొటె కృష్ణారావు,జి ఐలయ్య,సామ చంద్రారెడ్డి ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి,ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**